TO :


RNI APTEL / 2006 / 17980 "Registered" VSP / 142 / 2018- 2020

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ Website : christavanaadu.weebly.com


# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


సంపుటి :13 సంచిక :1 2018 ఆగస్టు 16-31 పేజీలు : 8 వెల : ₹ 5

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040


## అత్యున్నతుడు



క్రీస్తుకి పూర్వం ఓ భక్తుడు దేవున్నిలా వేడాడు. **దేవా, ఆకాశముకంటె అత్యున్నతుడవుగా నిన్ను కనపరచుకొనుము. నీ ప్రభావము సర్వభూమిమీద కనబడ నిమ్ము** ★ ఇది ఆ భక్తుని ఆశ! **'ఆశగల ప్రాణమును ఆయన తృప్తిపరచి యున్నాడు'**★ దేవుని బాస లోకాన యేసు రూపాన నెరవేరిందనుట మన సువార్త సేవలో ఓ భాగం. అదెలాగో, యేసు ఎలా అత్యున్నతుడో చదవండిమరి.

'అత్యున్నతుడు' ఈ పదం వింటే దాని అర్థాన్ని బట్టి అలాంటి వాడు ఎవరైనా ఉన్నారాయన్న ప్రశ్న ఉత్పన్నంగావాలి.. ఆలోచింపజేయాలంటారు పెద్దలు. ఆలోచిస్తే చాలా మందిని గురించి వారే అత్యున్నతులనిపిస్తుంటుంది. దేశాలిస్తున్న బిరుదులను బట్టి చూస్తే ప్రతీ దేశంలోను అత్యున్నత బిరుదు పొందిన వారెందరో ఉండొచ్చు. వారిలో ఎవర్ని అత్యున్నతుడనగలం? మన దేశంలో 'భారతరత్న' అత్యున్నతమైనది. దాన్ని పొందినవారి సంఖ్య ఎక్కువే. వారిలో ఎవర్ని అత్యున్నతుడనగలం? ఎవరో ఒకర్ని అనలేం.. అనకూడదు కూడాను! బిరుదులన్నవి చాలా విషయాల్లో ఉన్నాయి. 2లో

విశాఖపట్నం సెప్టెంబర్ 17,18 తేదీల్లో వివరాలు 5లో

### ప్రవచన ప్రభురాకడ సభలు

వేదిక : ఐపిసి చర్చ్, గొల్లలపాలెం అందరూ ఆహ్వానితులే!



మంచివారు దూరం కావడం, చెడ్డవారు దగ్గర కావడమే దు:ఖానికి నిదర్శనం

డా.చాగంటి కోటేశ్వరరావు



హద్దుమీరిన ఆశలు వివేకాన్ని శూన్యం చేస్తాయి

- రెవ.డా.నిరీక్షణ కె.కంచర్ల, హైద్రాబాద్



ఉపవాసం అంటే ఆకలితో ఉండటం కాదు... దేవునికి దగ్గరగా ఉండటం

పవన్ కళ్యాణ్ 'గోపాల గోపాల' చిత్రంలో



I am so delighted to know that CHRISTAVANAADU News Paper entered into the13th year. Let this Paper would really edify the hearts of many in the days to come. Let the grace of our Lord Jesus Christ shall be with you all through this year

Bishop M.A.Paul
Visakhapatnam

'క్రైస్తవనాడు' పేపరు 13వ, సం॥లో అడుగిడిన సందర్భంగా మా కుటుంబం తరపునా, సంఘం తరపునా

### శుభాకాంక్షలు




ఎడిటర్ కనకరాజు అన్నకు అభినందనలు

పాస్టర్ శివశంకర్ లాజరస్
సియోను మందిరం
భాను నగర్, విశాఖ - 22.

### 'క్రైస్తవనాడు' పేపరుకు దీవెన

కనకము లేని కనకరాజా!
వెండి బంగారములు శూన్యము నీకడ
హైందవ జీవితములో చచ్చు కాళ్ళ వికలాంగుడా!
ఏదో దొరుకునని తేరి చూచిన ఆశాహృదయుడా!
ప్రభు యేసు నామము కలిగిన ఐశ్వర్యవంతుడా!
దిగ్గున లేచిన సత్తువగల జింక కాళ్ళుగలవాడా!
నీటివాగుల కొరకు ఉరకలు పరుగులు పెట్టు దుప్పీ
నీవును, నీ ఇంటి వారును యెహోవాను -
సేవించుచున్న దైవకుటుంబమా!
ప్రభువు మిమ్మును శాంతికరమైన జలముల యొద్ద పరుండజేయును గాక! ఆమెన్!!



బిషప్ జాన్ దేవదాస్
హైద్రాబాద్

### 13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు మా హృదయపూర్వక దీవెనలు



రెవ.డా. డి.ఎస్.ఎన్.రాజు & ఫ్యామిలి
గాజువాక, విశాఖ.

తెలుగు రాష్ట్రాల్లో సమాధుల దొడ్డి స్థలాల్లో

### రాజకీయాలా?

విశాఖలోనూ అదే పరిస్థితి!

- ప్రభుత్వాధికారులతో కూడిన కమిటీలు?!
- నాయకుల ముసుగులో కొందరి హవా!
- వినతి పత్రాలంటూ.. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- ఇష్టానుసార వ్యాఖ్యలతో క్రైస్తవుల్లో గందరగోళం!

సెప్టెంబర్‌లో



12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు

### ఆశీస్సులు!

బిషప్ పి.పీటర్ దంపతులు, మన్నా చర్చ్, గాజువాక, విశాఖ.

భీమిలి, విశాఖపట్నం

# ప్రముఖ విద్యావేత్త.. క్రైస్తవనాయకులు 'ఆలివర్ రాయి' జనసేన పార్టీలో..!

- 'ఆలీవర్ రాయి' వైసిపి లో ఎందుకు ఇమడలేకపోయారు!
- తెదేపా నాయకుల పరిచయాలు పుష్కలంగా ఉన్నా అందులో చేరలేదెందుకు?
- విశాఖజిల్లా క్రైస్తవనాయకుల్లో ఆయనపై భిన్నాభిప్రాయాలు ఎందుకున్నాయి?
- వాటిని ఆయనెలా పరిష్కరించుకోనున్నారు?
- భీమిలి పరిసర ప్రాంతాల్లోనున్న ప్రజల్లో ఆయన సేవలపై స్పందనెలా ఉంది?
- జనసేన పార్టీలో కార్యకర్తలు నుంచి ఎటువంటి సహకారాలు అందుతున్నాయి?

తదితర ప్రశ్నలపై 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుతో ముఖాముఖిలో 'ఆలీవర్ రాయి' వెలిబుచ్చిన అభిప్రాయాలు... ఆయన మాటల్లోనే తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లో పాఠకులు చదువగలరు!



సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★

# అత్యున్నతుడు

**(మొదటిపేజీ తరువాయి)** సినిమాలకొస్తే – ఆస్కార్, సైన్స్ ప్రకారం 'నోబెల్' తదితర బిరుదులెన్నో ఉన్నాయి. అవి పొందిన వారిని ఆ సంవత్సరానికి గొప్పగానే భావిస్తాం. వారిలోను ఎవరో ఒకర్ని అత్యున్నతుడనలేం. అంతటా అన్నిటా అత్యున్నతుడనదగిన వాడు, అలా పిలువబడే అర్హతున్నవారు ఆధ్యాత్మికతలోనే ప్రపంచానికి దొరుకుతారు. ఆధ్యాత్మికులందరూ 'అత్యున్నతుడు' అంటూ మిగతా వారికి పరిచయం చేసేది దేవున్నే. **"ఆకాశమహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు"★** అని పరిశుద్ధ గ్రంథంలో మరోభక్తునిచే కొనియాడబడిన దేవుడు లోకానికే కాదుగాని సమస్త సృష్టికి 'అత్యున్నతుడు' అన్నదే ఆధ్యాత్మికుల బోధ. క్రీస్తుకు పూర్వం వేడిన తన భక్తుని కోరికను యేసు రూపాన తీర్చారు దేవుడు.

ఆధ్యాత్మిక ధోరణిని బట్టి ప్రపంచంలో దేవుళ్లుగా చెప్పబడిన వారందర్లోను ప్రత్యేకత కలిగిన వ్యక్తి యేసుక్రీస్తేనన్నది నిజం. ఆయన చరిత్ర కలిగున్నవారు. చరిత్రకే ఆధారభూతుడు. జీవన విధానంలో పాపమెరుగని పరిశుద్ధుడు. లోకంలో ఓ కుమారుడు ఎలా జీవిస్తే తల్లిదండ్రుల జన్మ ధన్యమౌతుందంటారో అలా జీవించి చూపిన వారే యేసు. బాల్యం నుంచి యవ్వనం వరకే కాదు తన జీవితం ముగిసే వరకు ఆయన జీవనశైలి లోకానికి మాదిరి చూపుటలో అత్యున్నతంగానే కనబడుతుంది. ప్రపంచానికి సందేశాలిస్తే ఏం లాభం? ఆయనకు ముందు, ఆయన తర్వాతి తరంలోను ఎందరో పుట్టారు సందేశాలిచ్చారు. కాల గర్భంలో కలసిపోయారు. యేసు సందేశాలిచ్చుట మాత్రమేగాక తన జీవన విధానంలో వాటిని ఆచరించి చూపారు. నోట చెప్పింది చేతల్లో చూపుట ఎంత కష్టతరమో ప్రయత్నిస్తే తెలుస్తుందన్నది పెద్దలమాట. తాను చెప్పిన, తనకంటే ముందే ప్రవక్తలచే చెప్పబడిన దైవాజ్ఞలను ఆచరించి చూపుటలో యేసే "అత్యున్నతుడు" అన్నదానికి చరిత్రే సాక్ష్యం.

నాటినుండి నేటివరకు ప్రజల్లో జరిగిన జరుగుతున్న చర్చలే అందుకు రుజువు. యేసు జననానికి ముందు జరిగిన అనేక సంఘటనలే గాక యేసు జననం నుంచి మరణం, ఆ తర్వాతి సంగతులకు పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. అలా పరిశుద్ధ గ్రంథ చరిత్రను తెలుపుతుందన్నదాంట్లో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

యేసు తన జీవన విధానంలో ఏనాడూ ఆడంబరాలకు పోలేదు. ఆయన్ని వెంబడించిన వారూ పోలేదు. లోకానికి సేవకునిలా పరిచారం చేయుటకు వచ్చానన్నారు. తనకోసం ఆస్తులు కూర్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నా వాటి ఊసే ఆయన బ్రతుకున కనబడదు. దాన్నే ఆయన శిష్యులూ పాటించారు. అలా జీవించుట లోకాన యేసు శిష్యులకే సాధ్యం. ఆ పేరున దొంగలూ నేడెక్కువగానే ఉన్నారు. వీరు ఆస్తులు పోగేసుకొంటూ క్రీస్తు పేరుచెప్పుకోవడం హేయం. యేసు తలవాల్చుకొనుటకు తనకు స్థలం లేదని చెప్పుకున్నారు. ఆయన్ను ఆనాడు వెంబడించిన శిష్యులూ అదే మాదిరి చూపారు. ఆ మాదిరినే కనబరచేవారు నేడూ ఉన్నారు.. ఉంటారు. అంతగొప్ప మాదిరి కనబరిచిన ఆధ్యాత్మిక నాయకుడైనా లేక నాయకురాలైనా యేసుకు ముందుగాని యేసుకు తర్వాతగాని ఎవరూ చరిత్రలో కనబడలేదన్నది నిజమా కాదో ఆలోచిస్తే తెలిసి పోతుందెవరికైనా! మరణ సమయంలోను తన్ను బాధించేవారిని క్షమించమనడం ఆయన ఓర్పుకు ప్రేమకు పరాకాష్ఠ. సిలువ శిక్ష సమయంలోను ఓ దొంగకు పశ్చాత్తాపం కలిగేట్లు కనిపించారు. తద్వారా దొంగకు తానిస్తానన్న రక్షణను ఇచ్చారు. **'నాయొద్దకు వచ్చువాని నేనెంత మాత్రమును త్రోసివేయను'★** అని తాను చెప్పిందాన్ని ఆ దొంగయెడల నెరవేర్చి చూపారు యేసు. ప్రపంచ చరిత్రలో అపూర్వఘట్టంగా చెప్పబడే మరణాన్ని జయించుటన్నదాన్ని చేసి చూపారు. నాడనేకులకు కనబడ్డారు. అలా తన్నుతాను లోకానికి ప్రత్యక్షపరచుకున్న విధానం ఆధ్యాత్మికంలో మహిమోన్నతం. ఇలా చెప్పుకొంటూపోతే 'అత్యున్నతుడు' అనిపించుకొనేందుకు కావల్సిన అన్ని లక్షణాలు యేసులోనే చూడగలం అన్నది క్రైస్తవ విశ్వాసం. దానికి బలం పరిశుద్ధ గ్రంథంలో రాయబడిన యేసు చరిత్రే.

లోకంలో జననం నుంచి మరణం వరకు రాయబడిన యేసు చరిత్ర ఆయనే 'అత్యున్నతుడు' అంటుంది. ఆయనేమో ఆయనకు మనకు తండ్రియైన దేవుడే అత్యున్నతుడు అంటారు. అది యేసుక్రీస్తు తన తండ్రికిచ్చిన గౌరవం. దాన్నే తన శిష్యులకూ నేర్పారు. నేడందుకు విరుద్ధంగా అనేకమంది ఆధ్యాత్మిక నాయకులన్న వారు తమ్ముతాము గొప్పచేసుకొనుట చూడగలు గుతున్నాం. వీరికి, 'అత్యున్నతుడు' అయిన యేసుక్రీస్తుకి జీవన విధానంలో ఎంత తేడా? ఆలోచించాలి!

తమ మతాల్లో ఇతరుల్ని చేర్చుకొనేందుకు సముద్రాలు దాటి వెళ్లిన వారిని ఆయన గద్దించారు. అలా చేస్తే వారిని నరకపాత్రులు చేస్తున్నారనీ వారిని హెచ్చరించారు. అలా మతాలు మార్చే వారిని గద్దించిన యేసుక్రీస్తు శిష్యుల్ని నేడు మతం మార్చే వారంటున్నారు. ఇది చాలా బాధాకరం. ఎవరూ ఎవర్నీ బలవంతంగా మతాలు మార్చలేరు. అంతెందుకు నేటి క్రైస్తవ కుటుంబాల్లోనే మిగతా వారెందరో క్రైస్తవ్యాన్ని అంగీకరించని వారుగా ఉన్నారు. ఈ విషయంలోను యేసు బోధ నిరాక్షేపనీయమే.. అత్యున్నతమే. అందుకే ఆయన ఆధ్యాత్మికంగానే గాక ఓ మనుష్యునిగాను అత్యున్నతంగానే జీవించారు. 'నన్ను చూస్తే దేవున్ని చూసినట్లే' అని ఆనాటి జనాంగానికి యేసు చెప్పారు. ఆయనకు ముందూ అలా చెప్పుకున్న వారు లేరు. ఆయన తర్వాతా అలా అనేంత సాహసం ఎవరూ చేయలేదన్నది సత్యదూరం కాదు. అలా జీవించిన యేసుకి శిష్యులముగా మా సంతోషం పరిపూర్ణమౌతుంటుంది. అందుకు దేవునికి స్తోత్రము.

**పాఠకులకో విన్నపం!** 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.

### ట్రైబల్ ఏరియా సేవలపై దృష్టి సారించిన

# లింగ్‌స్టోన్ మినిస్ట్రీస్



<u>విశాఖపట్నం :</u> లివింగ్‌స్టోన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ వై.రామ్మోహనరావు తమ మినిస్ట్రీ తరపున ఉత్తరాంధ్ర జిల్లాలతోబాటు తెలుగు రాష్ట్రాల్లోగల అన్ని ట్రైబల్ ఏరియా ప్రాంతాల్లో సేవ జరిపేందుకు నిశ్చయించారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా సీతంపేట ప్రాంతంలోను, విశాఖజిల్లా పాడేరు పరిసర ప్రాంతంలోనూ సువార్త ప్రకటనలతోబాటు సేవకుల సదస్సులను జరిపారు. ఆ యా ప్రాంతాల్లో సంఘాలను నిర్మించడానికి ఆయత్తపడుతున్నారు.. పునాదిరాళ్లూ వేసారు. రాబోవు రోజుల్లో నార్తిండియాలోనూ తమ సేవలు విస్తరించేందుకు ప్రణాళికలేస్తున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం గిరిజన ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల చిత్రాలే ఇవి.


**శ్రీకాకుళం జిల్లా**







**విశాఖ జిల్లా**





కొన్నేండ్ల క్రితం మరణించారు వై.రామ్మోహనరావు గారి తండ్రి మోతీరావు గారు. వారి జ్ఞాపకార్థం ఈ ఆగస్టు 5వ, తేదీన పాడేరు ప్రాంతాన సువార్త సభ జరిపి, ఆ ప్రాంత కాపరికి నూతన సంఘ నిర్మాణంగావించేందుకు పునాదిరాయి వేసామన్నారు వై.రామ్మోహనరావు గారు - ఎడిటర్.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,** 13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE, NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR, 1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET, SANGAREDDY DIST - 502 291.

**christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● facebook: christavanaadu**

**Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Raviraju : 9985656511**


**Br Y Dhana Raju : 9866113513**

**<u>ఎందుకు?! :</u>**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో...**

**13వ సంవత్సరం తొలి పేపరు**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

## ఇంకా కొత్తే!



**యే**సుక్రీస్తు కృపవల్ల, దేవుని ప్రేమలో ఆయనతో మాకుగల సహవాస కారణంగా 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభించబడి 12 ఏండ్లు పూర్తయి 13వ, ఏట ప్రవేశించింది. ఇది మమ్ము అతిదగ్గరగా ఎరిగిన అనేకులిస్తున్న సాక్ష్యం. అందుకు దేవునికి స్తోత్రము. మీ ప్రార్థన సహకారాలను బట్టి మీకు మా వందనాలు. నాడు ప్రారంభించినప్పట్నుంచి నేటి వరకు ప్రచురించబడి మీ చేతికందుతున్న ప్రతి పేపరు ముద్రణకు ముందు నాకు 'ఇంకా కొత్తే'! తొలిపేపరే అన్నట్లుంటుంది. జాగ్రత్తపరుస్తుంది. ఆ విధంగా ప్రతి పేపరు తొలి పేపర్లానే భావిస్తూ సాగుతున్న ఈ ప్రయాణం అప్రతిహతం! దీన్ని కొనసాగించువారు దేవుడే. ఎందుకంటే మా ఆర్థిక స్థితిగతులు అలాంటివి మరి. అప్పట్నుంచి ఇప్పటికి ఎనిమిది అడ్రస్సులు మారాం. అయినా మాకు సంతోషం. అందుక్కారణం – ఏమీ లేని, ఏమీ రాని మాచే పేపరు ప్రచురణగావించడం. అందుకు దేవునికే మహిమ. 'నరలోకాన' ఏమీ లేని వారమైనా 'పరలోకాన' క్రీస్తునందు అన్నీ కలిగున్నవారం అన్న సాక్ష్యాలు మా గురించి వినబడుతున్నప్పుడు మా కుటుంబాలు ఎంతో ఆదరణ పొందుతుంటాయి. ఆ సాక్ష్యాలు నిలబెట్టుకొనేందుకు అహర్నిశలు శ్రమిస్తుంటాం. అయినా అవి యేసుని బట్టి మాకు సునాయాసం. 'క్రైస్తవనాడు' పేపరుకు సాటిలేదు.. పోటీలేదు అన్న సాక్ష్యాలతో.. ఆశ్చర్యకర వాక్య వివరణలతో.. దుర్బోధలు చేసే బోధకుల నోళ్లు మూయిస్తూ మున్ముందుకు సాగుతున్నట్లు నిరంతరం సహకరిస్తున్న దేవునికి స్తోత్రము. 'క్రైస్తవనాడు' కోసం సాక్ష్యమిస్తూ బలపరుస్తున్న వారందరికీ మా వందనాలు.

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**దే**వుడు తన సంకల్పం ప్రకారం నరులను భూమి మీద చేసి వారికి ఏవి కావాలో వాటిని ముందుగానే సిద్ధపరిచారని మనం నమ్ముతున్నాం. అలాగే అబ్రహాము విషయంలో కూడా నీవు అనేక జనములకు తండ్రివి అగుదువని దేవుడు పలికారు. వారు బ్రతికున్న కాలంలో వారు ఆ మాటయొక్క నేరవేర్పును సంపూర్ణంగా చూడలేక పోయారన్నది సత్యదూరం కాదు. దేవుడు మాట తప్పని వాడు కాబట్టి తప్పక తన మాటను అబ్రహాము యెడల నేరవేర్చారు. నీకు బిడ్డ పుడతారని చెప్పిన దేవదూతలను శారాయి చూచి నవ్విందని పరిశుద్ధ గ్రంథమందు చూడగలం. గాని పిల్లలు పుట్టేందుకు యౌవ్వనం వృద్ధాప్యం అనేవి దేవునికి అసలు అడ్డురావని వారు గుర్తెరగలేదు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుటకు ఏదైనా చేయ సమర్థులని గ్రహించుటే గొప్ప సంగతి.

అబ్రహాము దంపతులు తమకు పుట్టిన బిడ్డను దేవునిలో పెంచారు. అప్పటికే అబ్రహాముకు వృద్ధాప్యంలో ఉన్నాడు. దేవుడు నా గర్భంనుండి అనేక మంది జనంగాన్ని తయారు చేస్తారని చెప్పిన దేవుని మాట అబ్రహాముకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనుట నిర్వివాదాంశం. అది ఆయన ఊహించిన సంభవం కాదు. దేవుడు పుట్టిన ఒక్క బిడ్డను ఇచ్చేయమన్నప్పుడు అదేంటి దేవుడు ఇచ్చేయమంటున్నారు మరి అనేక జనంగాన్ని రప్పిస్తానన్నారు కదా మరి దేవునికి ఈ కోరికేంటి అన్న సంశయం అబ్రహాములో మనము ఏకోశాన చూడలేము. కాబట్టే ఈ లోకంలో మనందరికి (విశ్వాసులకు) తండ్రిగా ఓ గొప్ప స్థానాన్ని దేవుని వలన అబ్రహాము పొందగలిగాడు.

దేవుడు బిడ్డను బలి ఇమన్నప్పటికి శారాయి ద్వారా ఒక బిడ్డకు తండ్రిగా ఉన్న అబ్రహాము దేవుని మాటకు లోబడ్డాడు కాబట్టే దేవుడు ఆయనను అనేక జనములకు తండ్రిగా చేసారు. అందునుబట్టి ఆయన అనేక జనములకు తండ్రిగా మన బోటి వారిచే పిలువబడుతున్నాడు.

**తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగాను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియై యున్నాడు ★**

పై దేవుని వాక్యం అబ్రహాముకు అనేక తరాల తర్వాత యేసు క్రీస్తు తదనంతరం వ్రాయబడినదిగా పరిశుద్ధ గ్రంథంలో చదువుతున్నాం. అంటే అప్పటి వాగ్దానాన్ని దేవుడు మరోసారి యేసుక్రీస్తు శిష్యుడైన పౌలుచే అప్పటి తరము వారికి గుర్తుచేసారు. దేవుని వలన అబ్రహాముకు కలిగిన ఆ ఘనత లోకంలో నాటి నుండి నేటి వరకే కాదు గాని ఈ యుగాంతం వరకు ఉంటుంది. ఈ ఆశీర్వాదం లోకాంతం వరకు అబ్రహాముకు ఉంటుందనుట మన హృదయాలను ఎంతో ఆనందింపజేయాలి.

**దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు ★**

దేవుడు అబ్రహాము కుమారుడితో ఒక వంశాన్నే ఏర్పరిచారు. చివరకు దేవుడు తనను పరిచయం చేసుకోడానికి కూడా వారి పేర్లను వాడుకున్నారు. అదేమనగా... నేను అబ్రహాము ఇస్సాకు యాకోబు దేవుడను అని లేఖనాల్లో వ్రాయించిన దేవుని మనస్సును చూడగలం. దేవునికి వారి పేర్లను వాడుకొనే అవసరతే లేదు. కాని వారి పేర్లను వాడుకున్నారంటే వారి జీవితంలో దేవునికి వారు ఇచ్చిన గౌరవం, విలువ అంతటిది. ఇది మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన జీవితాల్లో దేవుని మాటకు లోబడి ఆచరించాలి.

**కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము.**
**తండ్రులే కుమారులకు అలంకారము. ★**

చూసారు కదా దేవుని లేఖనం. ఆయన మనకు తండ్రి. ఆయనే మనకు అలంకారముగా ఉండాలే గాని ఈలోకంలో ధనం, హోదా, పేరు, పలుకుబడి కాదు. ఆయన అలంకారముగా ఉంటే లోకంలో ఎవరికీ లేని ఘనతను మనకు ఇస్తారన్నది గుర్తించండి. దేవునిలో ఎదిగేందుకు లేఖనాలను ధ్యానించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# ప్రకటన గ్రంథము 12

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

4.2. నందు దేవుడు సింహాసనముపై కూర్చొనియున్నాడు. ఈ సత్యమును మనము విశ్వసించుటకు బైబిల్‌లో ఆధారములు ఉన్నాయా ?

జవాబు : లూకా 16:19–31 నందు లాజరు చనిపోయినాడు. కాని అతని ఆత్మ అబ్రాహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడెను. అబ్రాహాము రొమ్ము అనగా క్రీస్తు మరణ పునరుత్థానము వరకు నీతిమంతుల ఆత్మలు నివసించిన చోటు దీనికి హెడ్స్ (ఘుఃవం) అని పేరు అనగా నీతిమంతుల ఆత్మలు భద్రముగా కాపాడబడుటకు ఉన్న అప్పటి పరదైసు అనగా పాతాళములో ఒక భాగముగా పరదైసు. ఈ పరదైసునకు ఎఫెసీ 4:7–11 నందు చెర అని చెప్పబడియున్నది. క్రీస్తు మరణించి పునరుత్థానము పొంది పరలోకమనకు ఆరోహణ మగునపుడు పాతాళములో ఉన్న పరదైసునుపరలోకమునకు కొనిపోయియున్నాడు (ఎఫెసీ 4:7–11). అనగా పాత నిబంధన గ్రంథమునందలి నీతిమంతులు కూడా యేసు క్రీస్తు సిలువ మరణము ద్వారా మాత్రమే, జన్మ కర్మ పాపములకు ప్రాయాశ్చిత్తమును పొందుకొని యేసుక్రీస్తు పునరుత్థానముతో వారు పరలోకమునకు ప్రవేశించిరి. (1పేతురు 4:6, మత్తయి 12:40, ప్రక 1:18, కీర్తన 16:10, లూకా 23:43). మన సారాంశమేమనగా లూకా 16:19–31 ప్రకారము లాజరు శరీరరీతిగా చనిపోయినను లాజరు ఆత్మ ఒక వ్యక్తిగా పరదైసునందు జీవించుచున్నాడు. కనుక దేవుడు కూడా 4:2 ప్రకారము తాను ఒక వ్యక్తిగా ఆయన తన సింహాసనముపై కూర్చోని యున్నాడని మనము విశ్వసించగలము. అదే విధముగా లూకా 16:19–31 ప్రకారము ధనవంతుడు శరీర రీతిగా మరణించినను తాను ఒక వ్యక్తిగా పాతాళములో బాధపడుచు యాతన పడుచున్నాడు. ఈ వాక్య ప్రకారము పరదైసునందు అబ్రాహాము మాటలాడుచున్నాడు. మరియు పాతాళములో ఉన్న ధనవంతుడు మాటలాడగలుగుచున్నాడు. కనుక మానవులు మరణము తరువాత వారు ఆత్మ స్వరూపులై యున్నను వారు మాటలాడగలరు అని నేర్చుకొనుచున్నాము. ఇట్లు దేవుని కూడ పరలోకమందు ఆయన తన సింహాసనముపై ఒక వ్యక్తిగా కూర్చోని మాటలాడును అని మనము విశ్వసించగలము. అదే విధముగా వధింపబడిన ఆత్మలు పరలోకమందు బలిపీఠము క్రింద ఉన్నట్లుగాను మరియు వారుమాటలాడుట ప్రక 6:9–11 నందు చదువగలము. దీని ద్వారా మానవుని ఆత్మ ఒక వ్యక్తిగా ఉండుట చదువగలము అట్లు దేవుడు కూడా తన సింహాసనముపై జీవించుచున్నాడని మనము విశ్వసించగలము. మరియు ప్రకటన 20:11–15 నందు మృతులు తీర్పు పొందుట చదువగలము వీరు యేసుక్రీస్తు తమ హృదయములలో అంగీకరించిన వారు కారు. వీరు దేవుని ద్వారా తీర్పు పొంది అగ్నిగుండములో పడవేయబడిరి. ఇట్లు మృతులు ఒక చోట ఉండుట గమనించగలము. కనుక ప్రక 4:2 ప్రకారము దేవుడు కూడా పరలోకమందు తన సింహాసనమందు ఆత్మ స్వరూపియై ఒక వ్యక్తిగా కూర్చొని యున్నాడని మనము విశ్వసించగలము. 2పేతురు 2:4 నందు పాపము చేసిన దూతలను పాతాళ లోకములో కటిక చీకటి గల బిళములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను అని చదువుచున్నాము. మరియు యూదా పత్రిక 6, 7 వచనములలో ఈలాగు వ్రాయబడి యున్నది "తమ ప్రధానత్వం నిలుపుకొనక తమ తమ నివాస స్థలమును విడిచిన దేవ దూతలను మహాదినమున జరుగు తీర్పు కొరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రము చేసెను. ఇట్లు బంధించి యుంచబడిన స్థలమును గ్రీకు మరియు లాటిన్ బాషలో టార్‌టరస్ అంటారు. టార్‌టరస్ అనగా గ్రీకు మరియు లాటిన్ బాషలో చీకటి గల అగాధము అని అర్థము. దూతలు ఆత్మ స్వరూపులై యున్నారు. ఇచట పాపము చేసిన దూతలు ఒక చోట యుండుట అని చదువుచున్నాము. కనుక దేవుడు కూడా ఆత్మస్వరూపి మరియు అతడు ప్రకటన 4:2 ప్రకారము ఒకచోట అనగా పరలోకమందు తన సింహాసనముపై ఆసీనుడై యున్నాడని విశ్వసించగలము. ప్రకటన గ్రంథము పఠించునపుడుమర్మముగా ఉన్న ఆత్మీయ లోకమును గురించి తెలిసియుండుట అవసరము.

**ఇది వరకు 2పేతురు 2:4 నందు పాపము చేసిన దూతలను దేవుడు పాతాళ లోకమందు బంధింపబడి యుండుట చదివినాము ఇట్లు పాతాళలోకములో బంధింపబడియున్న దూతలు ఎవరు** ?.

జవాబు : ఈ ప్రశ్నకు జవాబు గ్రహించుటకు నేడు శాస్త్రజ్ఞులు కనుగొనినట్లుగా ఆదామునకు ముందుకూడా ఒక మానవ ప్రపంచము ఉండినది. ఆనాటి ప్రపంచమును లూసిఫర్ ఏలుచుండెను. ఇతని పేరు ఇంగ్లీష్ బైబిల్‌లో లూసిఫర్ అని తెలుగు బైబిల్‌లో తేజోనక్షత్రము అని చదువుచున్నాము (యెషయా 14:12). ఇతడు భూప్రజలను దేవునికి విరోధముగా తిరుగుబాటు చేయ ప్రేరేపించినవాడు.

**ఇతడు సౌందర్యవంతుడై ఉండెను (యెహెజ్కేలు 28:17) కాని గర్వించుటచే తన స్థాయి నుంచి పడద్రోయబడియున్నాడు (1తిమోతి 3:6) కాని లూసిఫర్ ఎప్పుడు పడద్రోయబడియున్నాడు** ?

జవాబు : లూసిఫర్ నియమింపబడినవాడు అనగా సృష్టింపబడినవాడు ఇతనిలో పాపము ప్రవేశించింది (యెహెజ్కేలు 28:15). ఇతడు తనకు తాను గర్వించినపుడు పడద్రోయబడియున్నాడు (యెహెజ్కేలు 28:17) ఇతడు ఆదాము భార్య అయిన హవ్వను దేవునికి విరోధముగా పాపము చేయునట్లుగా ప్రేరేపించెను అనగా ఈ లూసిఫర్ ఆదామునకు ముందుగానే పడద్రోయబడిన దూతగా ఉంటున్నాడు. అందుచేత ఆదాము సృజించబడుటకు ముందుగానే లూసిఫర్ పడద్రోయబడియున్నాడు. లూసిఫర్ పడద్రోయబడినపుడు లూసిఫర్‌తో పాటు తన దూతలు కూడా పడద్రోయబడియున్నారు.

ప్రశ్న : **2పేతురు 2:4 నందు దూతలు పాపము చేసిరని చదువుచున్నాము. ఈ దూతలు ఏ పాపము చేసిరి? 2పేతురు 2:4 వచనము వివరింపుము**?

జవాబు : 2పేతురు 2:4 నందు దూతలు ఏ పాపము చేసిరో వివరించబడలేదు. కాని వారు కటిక చీకటి గల బిళములలోకి త్రోసివేయబడిరని చదువుచున్నము. కాని యూదా పత్రిక 6,7 వచనములను పఠించునపుడు కటిక చీకటిలో బంధించబడిన దూతలు వ్యభిచార పాపము చేసినట్లు చదువగలము మరియు 2పేతురు 2:4, యూదా పత్రిక 6,7వచనముల ప్రకారము వీరు తీర్పు వరకు ఇట్లు బంధింపబడియుందురని చదువుచున్నాము యూదా 6,7 లో చెప్పబడినట్లుగా ఈ దూతలు వ్యభిచారము చేసినట్లుగా ఆది.కా॥ 6:1–4 నందు చదువగలము. అనగా ఈ దూతలు లూసిఫర్‌తో పాటు భూమిపై పడద్రోయబడిన వారు. రెండవదిగా ఈ దూతలలో ఒక భాగము వారు వ్యభిచారపాపము చేయుటచే ప్రస్తుతము పాతాళములో బంధించబడియున్నారు. కనుక పడద్రోయబడిన దూతలో మిగతా దూతలు లూసిఫర్‌తోపాటు బంధకములలో లేకున్నను వారు పడద్రోయబయున్నారు. మరియు ఈ మిగతా దూతలు లూసిఫర్‌తో పాటు ఏడు సంవత్సరముల శ్రమల కాలమునందలి చివరి 31/2 సంవత్సరములలో, అనగా క్రీస్తు ఈ భూమిని పరిపాలించుటకు వచ్చుటకు ముందున్న 31/2 సంవత్సరములు దేవునికి విరోధముగా పోరాడుదురు (ప్రకటన 12:1–7).

ప్రశ్న : **యూదా పత్రిక 6,7 వచనములలో దూతలు కటిక చీకటిలో బంధించబడినట్లు చదువుచున్నాము, కనుక యూదా 6,7 వచనములలో వివరించుము** ?

**జవాబు :** ఈ వచనములలో దూతలు తమ నివాసస్థలమును విడిచిరి అని చదువుచున్నాము అనగా అధికా. 6:1–4 నందు మరియు 2పేతురు 2:4 ప్రకారము వీరుదేవుడు సృష్టించిన ఆదాముయొక్క పవిత్ర మానవ వంశమును చెరిపి వేయుటకు తమ మనస్సుకు నచ్చిన చక్కని స్త్రీలను వివాహము చేసుకొనిరి. ఇట్లు ఈ దూతలు యేసుక్రీస్తు ఈ లోకములో స్త్రీ సంతతిగా జన్మించక ఉండుటకు ఆదాము యొక్క పవిత్ర మానవ వంశమును చెరిపివేశిరి.

ప్రశ్న : **లూసిఫర్ తన దూతలతో కూడా ఆదాము సృష్టించబడుటకు ముందే భూమిపైకి పడద్రోయబడియున్నాడు. కనుక ఆదామునకు ముందున్న లోకమును అందు లూసిఫర్ చేసిన పనులను వ్రాయుము**?

**జవాబు :** మానవుని పురాతన అస్థిపంజరములు మరియు శల్యములను ఆధారముగా చేసుకొని నేటి శాస్త్రజ్ఞులు ఆదామునకు ముందు కూడా ఒక లోకము మరియు మానవ ప్రపంచమున్నట్లు తెలియచేయుచున్నారు. ఆది కా. 1:1–2 వచనములను చదువునపుడు దేవుడు భూమి, ఆకాశములను సృజించెను. దేవుడు దేవుని సృష్టించినను పరిపూర్ణముగా సృష్టిస్తాడు. కనుక భూమి ఆకాశములను పరిపూర్ణముగా సృష్టించాడు. కనుక ఆనాటి లోకమందున్న పాపమును బట్టి భూమి (ఆకాశము కాదు) నిరాకారముగాను శూన్యముగాను మార్చబడెను అని గ్రహించాలి.

1. దేవుడు సృష్టించినపుడు తన జ్ఞానముచేత ఆకాశమును కలుగచేసెను. మరియు భూమిని నీళ్ళమీద పరచెను. (కీర్తనలు 136:5–6).
2. అయితే ఆనాడున్న లోకముపై లూసిఫర్ ప్రభుత్వం చేయుచుండెను. ఆనాటి ప్రజలు చేయు పాపమును బట్టి భూమి నిరాకారముగాను, శూన్యముగాను మార్చబడెను, చీకటి అగాధ జలములపైన కమ్మియుండెను (ఆది 1:2)
3. ఆ తరువాత దేవుని గద్దింపునకు అగాధ జలములు పారిపోయెను (కీర్తన 104:5–9).
4. కనుక దేవుని భూమిని నిరాకారముగా ఉండునట్లు సృజించలేదు, నివాస స్థలమగునట్లుగానే సృజించెను (యెషయా 45:18)
5. కాని నివాస స్థలముగా ఉన్న అప్పటి భూమిపైని పట్టణములు దేవుని కోపాగ్నిచే పడగొట్టబడియుండెను. వెలుగు లేక పోయెను అది వరకు ఫలవంతమైన భూమి వెలుగు లేనందున ఎడారి ఆయెను. వెలుగు లేనందున జీవరాసులు లేకుండెను (యిర్మీయా 4:23–26) అనగా సాతానుడు మరియు అతని ప్రభుత్వము పడగొట్టబడెను (యెహెజ్కేలు 28:11–17, లూకా 10:18).
6. దేవుడుసముద్రమునందలి చేపలను, ఆకాశపక్షులను, భూమిపైని జంతువులను మానవుని, చెట్లను, ఫలవవృక్షములు మొదలగు వాటిని రెండవదిగా సృష్టించెను (ఆది.కా. 1:3 నుండి 2:25)
   ఇది వరకు సాతానుడు ఆత్మ స్వరూపి అనియు, సాతానుని దూతలు కూడ ఆత్మ స్వరూపులనియు, సాతానుడు ఏలాగు ఈ భూమిపై ఆనాటి ప్రజలు పాపము చేయుటకు కారకుడయ్యాడో కొంత పఠించియున్నాము. ప్రకటన 4:2 నందు దేవుడు సింహాసనముపై కూర్చొని యున్నాడు. దేవుడు మరియు దేవుని దూతలు ఆత్మ స్వరూపులై యున్నారు.

**పరలోకమందున్న దేవుని సింహాసనము గూరించి తెలుసుకొనుటకు ఈ క్రింది వేద భాగములు కూడా మనకు తోడ్పడగలవు.**

ప్రకటన గ్రంథములో 1:4, 3:21, 4:5–10, 5:1–13, 6:16, 7:9–17, 8:3, 12:5, 14:3–5, 16:17, 20:11, 21:5, 22:1–3. యెషయా గ్రంథములో 6:1 దానియేలు గ్రంథములో 7:9 యెహెజ్కేలు గ్రంథములో 12:6, 10:1 హెబ్రీ పత్రికలో 1:3, 12:2.

**(13వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

## 12. నీ నోరు బాగుగా తెరువుము నేను దాని నింపెదను

– కీర్తన 81:10

**“ఐగుప్తీయుల దేశములోనుండి నిన్ను రప్పించిన నీ దేవుడనగు యెహోవా నేనే నీ నోరు బాగుగా తెరువుము నేను దాని నింపెదను.”** – కీర్తన 81:10

మనుష్యులముందు నోరు తెరిస్తే, నీకు నోరు బాగా ఎక్కువయింది, నోరు ముయ్యమంటారు. కాని దేవుడంటున్నాడు నీ నోరు బాగుగా తెరువుము నేను దానిని నింపెదనని. ఎంత మంచి దేవుడు. దేవుని సన్నిధిలో మన నోరు తెరవాలి దేవుని సన్నిధిలో నోరు తెరవడమంటే ప్రార్థనలో విసుకక నిత్యము ప్రార్థన చేయాలి. అప్పుడు దేవుని ఆశీర్వాదములు పొందుతావు.

తల్లిపక్షి ఆహారము తెచ్చి పిల్లలకు అందించే దృశ్యము గమనించారా? తల్లిపక్షి ఆహారము అందించగానే పిల్లపక్షులు తమ నోరు బాగుగా తెరచి ఆహారము అందుకుంటాయి. అలాగే దేవుని సన్నిధిలో మన నోరు తెరచి అడిగినప్పుడు తన ఆశీర్వాదములు అందించడానికి దేవుడు సిద్ధముగా ఉన్నాడు. దేవుడు ఎల్లప్పుడు కోపించడు. ఆయన కోపము నిమిషమాత్రము, దయ ఆయుష్కాలమంత ఉంటుంది. ఆయన ప్రేమామయుడు. దీర్ఘశాంతము బహుకృపయుగల దేవుడు. అడుగుడి మీకియ్యబడునని ప్రభువే సెలవిచ్చాడు. అడగందే అమ్మయినా అన్నం పెట్టదనే సామెత ఉంది. ప్రార్థనలో నీ నోరు తెరచి అడిగినప్పుడు దేవుడు తన ఆశీర్వాదములతో నింపుతాడు. అడగకపోతే ఏదీ పొందలేము.

**“దేవుని అడుగనందున మీకేమియు దొరుకదు.”** – యాకోబు 4:2

మా సంఘములో విశ్వాసులకు ప్రార్థన ద్వారా దేవుని అడిగే తర్ఫీదు ఇస్తున్నాము. అది ఉదయకాల ప్రార్థన, గొలుసు ప్రార్థన, ఉపవాస ప్రార్థన, సంపూర్ణ రాత్రి ప్రార్థన. ఎందుకంటే దేవుని సన్నిధిలో విశ్వాసులు నోరు తెరచి అడగటానికే. నీ నోరు బాగా తెరిస్తే ఆయన దాని నింపుతాడు. నోరు తెరవడమంటే గట్టిగా కేకలు పెట్టడము, అరవడము కాదు. నీ హృదయములో ఉన్న భారమంతా దేవుని సన్నిధిలో తెలియజేయాలి. నీకేమి కావాలో దేవుని అడుగు. నీ కుటుంబము దీవింపబడాలా? నీ పిల్లలు భక్తులు కావాలా? నీ కుమార్తెల వివాహము జరగాలా? నీకున్న అప్పులు తీరాలా? ఆరోగ్యము కావాలా? ఏది కావాలన్నా ఆయనను అడుగు. అడుగు ప్రతివాడు పొందుతాడు. నీవు పరిశుద్ధాత్మతో నింపబడాలంటే నోరు తెరచి అడుగు. కొలతలేని పరిశుద్ధాత్మతో నింపుతాడు. ఆత్మ వరములతో నింపుతాడు.

దేవుడు నిన్ను తన ఆశీర్వాదములతో నింపాలంటే నీవు దేవుని మాట వినాలి. విగ్రహారాధన చేయకూడదు. పాపముంటే విడిచిపెట్టాలి. దేవుని చిత్తానుసారముగా జీవించాలి.

**“నా ప్రజలారా, ఆలకింపుడి నేను మీకు సంగతి తెలియజేతును అయ్యో ఇశ్రాయేలూ, నీవు నా మాట వినిన యెడల ఎంత మేలు! అన్యుల దేవతలలో ఒకటియును నీలో ఉండకూడదు అన్యుల దేవతలలో ఒకదానికి నీవు పూజచేయకూడదు. ఐగుప్తీయుల దేశములోనుండి నిన్ను రప్పించిన నీ దేవుడనగు యెహోవాను నేనే నీ నోరు బాగుగా తెరువుము నేను దాని నింపెదను.”**

– కీర్తన 81:8-10

## 13. నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను


– మత్తయి 25:21

“అతని యజమానుడు – భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను” – మత్తయి 25:21

మత్తయి సువార్త 25:14 నుండి 30 వచనములలో ఉన్న వాక్యభాగములో పరలోక రాజ్యమును గూర్చి ఒక ఉపమానము శిష్యులకు బోధిస్తాడు. ఒక యజమానుడు దేశాంతరము వెళుతు దాసులను పిలిచి తన ఆస్తిని వారికప్పగిస్తాడు. ఒకనికి అయిదు తలాంతులు, ఒకనికి రెండు తలాంతులు, మరియొకనికి ఒకటియు ఎవరి సామర్థ్యము చొప్పున వారికిస్తాడు. కొంత కాలము గడిచిన తరువాత యజమానుడు తిరిగి వచ్చి తన దాసులను పిలిచి లెక్క అడుగుతాడు. అయిదు తలాంతులు తీసుకున్నవాడు ప్రయాసపడి అయిదు తలాంతులులను పదిగా చేస్తాడు. ఆ దాసునితో భళా, నమ్మకమైన మంచి దాసుడా నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను అంటాడు. అలాగే రెండు తలాంతులు తీసుకున్నవాడు కష్టపడి రెండింటిని నాలుగు తలాంతులుగా చేస్తాడు. ఆ దాసునికూడ భళా, నమ్మకమైన మంచి దాసుడా అని యజమానుడు ప్రశంసించాడు. కాని ఒక్క తలాంతు తీసుకున్న దాసుడు సోమరితనముతో ఏపని చేయకుండా ఆ తలాంతును పాతిపెట్టాడు. యజమానుడు ఆ దాసునితో – సోమరివైన చెడ్డదాసుడా, నేను విత్తనిచోట కోయువాడను, చల్లనిచోట పంట కూర్చుకొనువాడనని నీవు ఎరుగుదువా? అట్లయితే నీవు నా సొమ్ము సాహుకారులయొద్ద ఉంచితే నేను వచ్చి వడ్డీతో కూడ నా సొమ్ము తీసికుందునని చెప్పి ఆ తలాంతును వాని యొద్దనుండి తీసివేసి, పదితలాంతులు గలవాని కియ్యుడు. కలిగిన ప్రతివానికి ఇయ్యబడును అతనికి సమృద్ధి కలుగును, లేనివానియొద్దనుండి అతనికి కలిగినది తీసివేయబడును. మరియు పనికిమాలిన ఆ దాసుని వెలుపలి చీకటిలోనికి త్రోసివేయమంటాడు.


అందరికీ అనేకమైనవాటిమీద అధికారము కలిగియుండాలనే ఆశ. దేవుని కార్యములమీద లేక గృహములో అధికారము కావాలని ఆశిస్తారు. కాని పని చేయరు. సోమరివారు అధికారము ఎలాగు పొందుతారు? దేవుడు నీకిచ్చిన తలాంతులు సామర్థ్యమును, దేవుని రాజ్యవ్యాప్తికొరకు, దేవుని కొరకు గొప్ప కార్యములు చేయడానికి వాడినప్పుడు యజమానుడు 'భళా, నమ్మకమైన మంచి దాసుడా' అని ప్రసంసించి నీకు అనేకమైనవాటిమీద అధికారము అనుగ్రహిస్తాడు.

నాకు తెలుసు దేవుడు ఈ సంఘమును అత్యధికముగా ఆశీర్వదిస్తాడని, నమ్మకమైన వ్యక్తులకొరకు ప్రార్థన చేస్తున్నాను. నా దగ్గర పనిచేసేవారిని ఎప్పుడూ గమనిస్తుంటాను. కొంచెములో నమ్మకముగా ఉండాలి. ఒక వంద రూపాయలు నీకిచ్చినప్పుడు అడిగినా అడగకపోయినా లెక్క చెప్పి మిగిలినది తిరిగి ఇవ్వాలి. ఆ... అమ్మ మరచిపోయింది. అడుగదులే అని మిగిలింది దాచుకుందామని అనుకోకూడదు. అబద్ధికులు ఆయన సన్నిధిలో నిలువలేరు. నీ చలాకీతనము, మోసము దేవుని సన్నిధిలో చెల్లదు. దేవునికి తెలుసు ఎవరిని నమ్మాలో, ఎవరికి బాధ్యతలను అప్పగించాలో. దేవుడు నీకప్పగించిన కొద్దిలో నీవు నమ్మకముగా ఉంటే నిన్ను అనేకమైనవాటిమీద నియమిస్తాడు. దేవుడు మోషేనుగూర్చి సాక్ష్యమిస్తున్నాడు. మోషే నా ఇల్లంతటిలో నమ్మకమైవాడు అంటున్నాడు. మోషే సాత్వికుడు, నమ్మకమైనవాడు. దేవునితో ముఖాముఖిగా మాట్లాడేవాడు కనుకనే ఇశ్రాయేలీయులందరి మీద నాయకుడిగా నియమించాడు. నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా లభిస్తాయి. పరిచర్య విస్తరించినప్పుడు నమ్మి బాధ్యతలు అప్పగిస్తే నమ్మకముగా నిర్వహించాలి. అట్టివారికి యజమానుని ప్రసంస లభిస్తుంది. ప్రసంసతో పాటు అనేకమైన వాటిమీద అధికారము పొందుతారు. యజమానుని సంతోషములో పాలుపొందుతావు. సోమరితనముతో దేవుడు నీకిచ్చిన తలాంతులు వాడకుంటే నీ యొద్దనుండి దానిని తీసివేస్తాడు. కలిగిన ప్రతివానికి ఇయ్యబడును. అతనికి సమృద్ధి కలుగును. లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును. ఆయన చూచుచున్న దేవుడు. నీలో నమ్మకత్వము, నిజాయితీ, యథార్థత, నీతి ఉండాలి. ఆయన యథార్థవంతులకు ఏ మేలు చేయకమానడు. నీకు ఏ బాధ్యత అప్పగించినా నమ్మకముగా నిర్వహిస్తే నిన్ను అనేకమైనవాటిమీద అధికారిగా నియమిస్తాడు. క్యాసెట్ పరిచర్య అయినా, పత్రికా పరిచర్య అయినా



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

సువార్త పరిచర్య అయినా ఏదయినా నీ శక్తి లోపము లేకుండా నమ్మకముగా చేస్తే సమృద్ధియైన దేవుని దీవెనలు పొందుతావు. ఆయన చూచుచున్న దేవుడు. తనయందు యథార్థ దృష్టి గలవారిని బలపరచడానికి ఆయన కనుదృష్టి లోకమందంతట సంచరిస్తుంది. యోసేపు పోతీఫరు గృహములో నమ్మకముగా పనిచేశాడు. పోతీఫరు యోసేపును తన యింటిమీద విచారణకర్తగా నియమించి తనకు కలిగినదంతయు యోసేపుకు అప్పగిస్తాడు. పాపము ప్రేరేపిస్తే పాపము విడిచి పారిపోయిన యోసేపుకు దేవుడు తోడైయున్నందున ఫరోయొక్క అనుగ్రహము పొందాడు. ఫరోరాజు యోసేపును ఐగుప్తు దేశమంతటిమీద అధికారిగా నియమించాడు. దాసుడిగా ఐగుప్తుకు కొనిపోబడిన యోసేపు తన నమ్మకత్వముతో ఐగుప్తు దేశమంతటిమీద అధికారిగా అయిపోయాడు. నీవు నీకప్పగింపబడిన కొద్దిలో నమ్మకముగా ఉండి యథార్థ హృదయముతో పనిచేస్తే దేవుడు అనేకమైనవాటిమీద నీకు అధికారమిచ్చి నిన్ను నియమిస్తాడు. హెచ్చు దేవునినుండే కలుగుతుంది.



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

## నిద్రాణమై ఉన్న మన ప్రతిభకు దేవుని కృపతోనే గుర్తింపు

అమెరికాలోని టెక్సాస్‌లో ఒక వ్యక్తి 35 ఎకరాల ఎస్టేట్‌ను వ్యవసాయం కోసం కొన్నాడు. ఎన్ని పంటలు వేసినా ఏదీ ఫలించక పూర్తిగా విసిగిపోయాడు. ఆ భూమి కారణంగా నిండా అప్పుల్లో కూరుకుపోయాడు. ఇక ఆ భూమి ఎందుకూ పనికిరాదని నిర్ధారించుకొని ఎంత తక్కువ ధరకైనా అమ్మేయాలనుకుని, సలహా కోసం ఒక ప్రాణస్నేహితున్ని సంప్రదించాడు. అతడొచ్చి ఎస్టేట్‌నంతటినీ క్షుణ్ణంగా పరిశీలించాడు. నీ నష్టమెంత? అని అతన్నడిగాడు. లక్షడాలర్లన్నాడతను. నేను నీకు రెండు లక్షల డాలర్లిస్తాను దీన్ని ఎవరికీ అమ్మవద్దు. కాకపోతే నేను చెప్పే వ్యాపారాన్ని ఈ భూమిమీద చేసి వచ్చే ఆ లాభాల్లో నాకు పదిశాతం వాటా ఇవ్వగలవా? అన్నాడు. చేసేదేమీలేక అతను సరేనన్నాడు. మరునాడే ఒక రిగ్ తెప్పించి డ్రిల్లింగ్ మొదలు పెట్టారు. ఆశ్చర్యకరంగా అక్కడ చమురు నిక్షేపాలు బయటపడ్డాయి. ఐదేళ్ళలోనే వాళ్ళిద్దరూ కుబేరులయ్యారు.

ప్రతి మానవుణ్ణి దేవుడు ఒక అమూల్యమైన నిగూఢ శక్తిగా సృష్టించాడు. అయితే చాలామంది తమలో నిక్షిప్తమై ఉన్న ప్రతిభ వెలుగు చూడకుండానే రాలిపోతుంటారు. మానవుని ప్రతిభా పాటవాలు వెలుగులోకి రాకుండా అవిధేయత, పాపం అనే మబ్బుల్ని సాతాను అడ్డంగా పెడుతూంటాడు. దేవుని కంటే నరుడు కొంచమే తక్కువ వాడని దేవుని వాక్యం చెబుతోంది (కీర్తన 8:5). ఈ లోకాన్నే పరలోకంగా మార్చుకోగలిగిన సమర్థతను, ప్రతిభను దేవుడు మానవుడికివ్వగా, మానవుడు దేవుని మీద తిరుగుబాటు చేసి సాతాను కోరల్లో చిక్కి, అటు లోకాన్ని ఇటు తన జీవితాన్నీ కూడా నరకంగా మార్చుకొంటున్నాడు. మానవుని ప్రతిభకు దేవుని కృప తోడైనప్పుడు అదొక అద్భుత 'ఆత్మీయ ప్రక్రియ'గా రూపుదిద్దుకొని లోకకళ్యాణానికి అది కారకమవుతుంది. బైబిలులో ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకూ చూస్తే, మహావీరులుగా రాణించినవాళ్ళెవరూ అసాధారణ నేపథ్యంనుంచి వచ్చినవాళ్ళేమీ కాదు. వారిలో ఎక్కువమంది పిరికివారు, పామరులు, పాపులుగా లోకం ముద్రవేసినవారు. అయితే వాళ్ళంతా దేవుని సంకల్పానికి విధేయతతో తలవంచి ఆయన కృప అనే పునాది మీద తమ జీవితాన్ని, పరిచర్యల్ని పునర్నిర్మించుకొని చరిత్రగతినే మార్చేశారు.

తండ్రికి దూరమైతే మన ప్రతిభ ఎంత వ్యర్థమవుతుందో చెప్పడానికి మంచి నిదర్శనం తప్పిపోయిన కుమారుడు. తండ్రిని తిరిగి ఆశ్రయించిన కారణంగానే అతడు పోగొట్టుకున్న దానికి వెయ్యిరెట్లు తిరిగి పొందగలిగాడు. అయితే తండ్రి వెంటే ఉన్న అతని అన్నగారిది నిజానికి అతనికన్నా భ్రష్టమైన జీవితం. తండ్రికి పరిచర్య చేస్తాడు కాని ప్రేమతో కాదు. ఎంత వీలైతే అంత తండ్రి ఇంటిని గుల్లచేయాలన్న స్వార్థంతోనే! అందుకే తమ్ముడు తిరిగి ఇంటికి రావడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. 'తండ్రి ఇంటిని' నిరాటంకంగా దోచేసుకుందామనుకున్న అతని ప్లాన్‌లన్నీ విఫలం కావడంతో కలత చెంది తండ్రిని, తమ్ముణ్ణి కూడా నిందించాడు. వారం వారం ప్రసంగాలు చేస్తూ అందులో ఒక్క ముక్క కూడా ఆచరించని వారికి ఈ పెద్దన్న ప్రతీక. తమ్ముడు విధిలేక కొంత కాలం పందులు మేపాడు. కాని ఆరంభం నుండీ అవిధేయత, కుళ్ళు, మోసం, అబద్ధాలు, వ్యభిచారం లాంటి పాపాలు అనే పందులతోనే పెద్దన్న సహవాసం. అతని జీవితం నిండా వాటిదే దుర్గంధం! అందుకే ప్రభువును ఆశ్రయించడంలోనే మన జీవన సాఫల్యమని గ్రహిద్దాం.



ప్రపంచ జనాభాలో క్రైస్తవ్యం అగ్రస్థానంలో ఉండుటకు గల కారణం 2000 సం॥ల క్రితం వాక్యమైన క్రీస్తు లోకానికి అవతరించడం. పరలోకంలో ఆత్మగా ఉన్న క్రీస్తు రూపం మానవ దేహాన్ని ధరించి భువి పైకి వస్తే, యేసు పునరుత్థాన అనంతరం పరిశుద్ధాత్మవలన అపొస్తులులు శరీరధారియైన వాక్యమునకు అక్షర రూపమిచ్చారు. అవి 66 పుస్తకాల సమ్మేళనమై పరిశుద్ధ గ్రంథంగా లోకానికి దేవుని సాక్షాత్కరింపజేస్తోంది. నేటికీ క్రీస్తు మన మధ్యనుండుటకు గల కారణం ఆ అక్షరాలైతే, అవే అక్షరాలను క్రీస్తు మాటలుగా గత 12 ఏండ్లుగా వాస్తవాలను వాక్యంతో కలిపి అక్షర రూపంలో ఈ సమాజానికి అందిస్తున్న నా ప్రియ సోదరుడు, దేవుని కుమారుడైన వై.కనకరాజు గారు మరియు ఆయన నడిపిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరు యొక్క అభివృద్ధికాంక్షిస్తూ శుభములు తెలియజేస్తున్నాను.

క్రీస్తు తరుపున న్యాయవాది

**డా.ఎల్.ప్రసన్న బాబు గారు**
M.A.B.L.M.B.I.H.P.HD
JOINT-DIRCTOR OF BOUI
AITCC NATIONAL VICE-PRESIDENT



13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గారికి మరియు వారి కుటుంబానికి

**శు భా కాం క్ష లు**

**పి.సుందర్ సింగ్**
అడ్వకేట్, భీమిలి, విశాఖ జిల్లా.



వాస్తవాలు రాయడంలో 'క్రైస్తవనాడు'కి మించింది లేదు. యథార్థాలు రాయడంలో ప్రతిస్పందించే పత్రికగా పేరుగావించిందని నే నమ్ముతున్నాను. ఇట్టి క్రైస్తవ పత్రిక 13వ, సంవత్సరంలో ప్రవేశించిన శుభసమయంలో దేవుని దయతో క్రైస్తవ సంఘాల ఆదరణతో వెలుగొందుతూ ఇంకా వర్ధిల్లాలని, మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమానికి మా వంతు సహకారముంటుందని తెలియజేస్తూ.. పత్రిక మరింత విస్తరణ కోసం ప్రార్థిస్తున్నాము.

**రెవ.విల్సన్‌బాబు,** గ్రేటర్ విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు
హోలీక్రాస్ చర్చ్ పాస్టర్, విశాఖపట్నం.

12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు'కు



**శుభాకాంక్షలు**

**పాస్టర్ ఎ.రవిబాబు,** గాజువాక, విశాఖపట్నం.

'క్రైస్తవనాడు' పేపరు 12 సం॥లు దిగ్విజయంగా పూర్తిచేసుకొని 13వ సం॥లో ప్రవేశించిన శుభ సందర్భంలో బ్రదర్ వై.కనకరాజు గారికి, వారి కుటుంబానికి



**అభినందనలు**

**రెవ.డా.జాన్ సమర్పణ రాజు**
విశాఖపట్నం.

13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
**అభినందనలు!**

JESUS CHRIST IS LORD OF ALL ACTS 10:36

**BERACHAH FULL GOSPEL MINISTRIES**
(Govt. Regd. No. 4329/98)



*Founder & President*
Senior Pastor
Rev. NEELAM MICHAEL
(late)



**PASTOR NEELAM RAJENDRA PRASAD**
9100871036. 9347719164


PLOT NO, 568,
SIDDIIQUE NAGAR, BEHIND T. ANJAIAH NAGAR, KOTHDAGUDA (POST) R.R.DIST,
HYDERBAD. Telangana. 500 084.
berachahministries568@gmail.com



తాను నమ్మిన విలువలకు సిద్ధాంతాలకు కట్టుబడి "ద్వాదశవర్షాలు" దిగ్విజయంగా పూర్తి చేసుకొని సువార్తనందిస్తూ త్రయోదశ వర్షంలో అడుగిడుతున్న ఈనాటి మేటి పత్రిక 'క్రైస్తవనాడు' కు నా శుభాశీస్సులు." ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గారికి, వారి కుటుంబ సభ్యులకు, పరిశ్రమిస్తున్న పత్రికా సిబ్బందికి నా హృదయపూర్వక శుభాభినందనలు.

**– పాతూరి రాధాకృష్ణారావు,** వైదిక పురోహితులు,
మండపేట, తూ.గో.జిల్లా.

దేవుడు ఆశ్చర్య రీతిగా 12 వసంతాలు పూర్తిచేసుకున్న 'క్రైస్తవనాడు' పక్షపత్రిక క్రైస్తవ విశ్వాసులకు, సేవకులకు, సంఘాలకు సత్యమైన సందేశాన్ని అందిస్తున్న ఎడిటర్ బ్రదర్ కనకరాజు గారికి మా సంఘం తరపున, మా అసోసియేషన్ తరపున దేవుని పేరట శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



**పాస్టర్ ఎస్.రవికుమార్ & ఫ్యామిలి**
పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్, గాజువాక, విశాఖపట్నం.



13వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు

**అభినందనలు**

**బ్రదర్ ఎస్.ఆర్.కవిత**
**క్రీస్తు సంఘం**
హౌసింగ్‌బోర్డు కాలనీ, గంట్యాడ, గాజువాక, విశాఖపట్నం.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.